మండల పరిషత్ కార్యాలయంలోకి సబ్ కోర్టు

సబ్‌కోర్టును తాత్కాలికంగా కోదాడ ఎంపీపీ కార్యాలయం లోకి మార్చిన సందర్భంగా పూజలు నిర్వహిస్తున్న జిల్లా ప్రధాన న్యాయమూర్తి గోవర్ధన్‌రెడ్డి, సివిల్ జడ్జి సురేశ్

కోదాడ, నవంబర్ 11 : కోదాడ నూతన కోర్టు భవనం పూర్తయ్యేంత వరకు తాత్కాలికంగా రెండు సంవత్సరాల పాటు సీనియర్ సివిల్ జడ్జి కోర్టు కార్యకలాపాలు కోదాడ మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించనున్నారు. కాగా సోమవారం మండల పరిషత్ కార్యాలయంలో సూర్యాపేట జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎస్.గోవర్ధన్‌రెడ్డి, సీనియర్ సివిల్ జడ్జి సురేశ్, జూనియర్ సివిల్ జడ్జి భవ్యతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రస్తుతం ఉన్న భవనం ఇరుకుగా మారి వర్షం వస్తే అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్న దృష్ట్యా ఈ భవనంలోకి మార్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు ఎస్ఆర్‌కే మూర్తి, ఉపాధ్యక్షుడు గట్ల నరసింహారావు, సెక్రటరీ చింతకుంట్ల రామిరెడ్డి, సీనియర్ న్యాయవాదులు, దేవబత్తిన నాగార్జున, ఎలక సుధాకర్, సిలువేరు వెంకటేశ్వర్లు, శరత్‌బాబు, ఈదుల కృష్ణయ్య, ఉయ్యాల నరసయ్య, సీతారామరాజు, బండి వీరభద్రం, అబ్దుల్, రహీం, కడారు వెంకటేశ్వర్లు, శ్రీధర్, హేమలత, నవీన్, హుస్సేన్, మంద వెంకటేశ్వర్లు, కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.

విద్యార్థులు క్రీడల్లో రాణించాలి : ఎమ్మెల్యే పద్మావతిరెడ్డి

మాట్లాడుతున్న ఎమ్మెల్యే పద్మావతిరెడ్డి

నడిగూడెం, నవంబర్ 11 : గురుకుల విద్యార్థులు క్రీడల్లో రాణిస్తూ జాతీయ, అంతర్జాతీయ స్థాయికి ఎదుగాలని ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతిరెడ్డి అన్నారు. నడిగూడెం సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాలలో సోమవారం 10వ జోనల్ స్పోర్ట్స్ మీట్‌ను ప్రారంభించిన అనంతరం ఆమె మాట్లాడారు. నాలుగు రోజుల పాటు జరిగే స్పోర్ట్స్ మీట్‌లో విద్యార్థులు వివిధ ఆటల్లో ప్రతిభను చాటి పాఠశాలలకు మంచి పేరు తేవాలన్నారు. నడిగూడెం గురుకుల పాఠశాలకు కావాల్సిన సౌకర్యాలు కల్పిస్తానని హామీ ఇచ్చారు. తొమ్మిది పాఠశాలలకు చెందిన 765 మంది విద్యార్థులు ఈ పోటీల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ వాణి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బూత్కూరు వెంకట్‌రెడ్డి, డీసీఓ విద్యాసాగర్, ప్రిన్సిపాల్ పద్మ, వెంకటేశ్వర్లు, అరుణకుమారి, విజయలక్ష్మి, ఎంఈఓ ఉపేందర్‌రావు, మాజీ జడ్పీటీసీ బాణాల కవిత, పేరెంట్స్ కమిటీ చైర్మన్ బాణాల నాగరాజు, సింగిల్‌విండో చైర్మన్ రాజేశ్, నాయకులు, పుల్లారెడ్డి, నర్సయ్య, వైస్ ప్రిన్సిపాల్ వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

చదువుతోపాటు క్రీడలను ప్రోత్సహించాలి : ఏఎస్పీ

ప్రీమియర్ లీగ్‌ను ప్రారంభిస్తున్న ఏఎస్పీ నాగేశ్వర్‌రావు

సూర్యాపేట టౌన్, నవంబర్ 11 : విద్యార్థులు చదువుతోపాటు క్రీడల పట్ల శ్రద్ధ చూపాలని అడిషనల్ ఎస్పీ నాగేశ్వర్‌రావు అన్నారు. జిల్లా కేంద్రంలోని ఎస్‌జీఎం క్రికెట్ అకాడమీలో సోమవారం నిర్వహించిన నారాయణ ప్రీమియర్ లీగ్ నల్లగొండ జోన్, ఎన్‌పీఎల్ జోన్ లెవల్ క్రీడలను ప్రారంభించి మాట్లాడారు. కార్యక్రమంలో నారాయణ డీజీఎం రమణారెడ్డి, ఏజీఎం రమేశ్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, ప్రిన్సిపాల్స్ పుష్పలత, నరేశ్, హరిత, సైదులు, దివ్య, కోహిత పాల్గొన్నారు.

సుకన్య సమృద్ధి యోజనను సద్వినియోగం చేసుకోవాలి

సుకన్య సమృద్ధి యోజన పథకంపై అవగాహన కల్పిస్తున్న సురేశ్‌గౌడ్

పెన్‌పహాడ్, నవంబర్ 11 : పోస్టల్‌శాఖ ద్వారా కేంద్ర ప్రభుత్వం ఆడ పిల్లలకు అందిస్తున్న సుకన్య సమృద్ధి యోజన పథకాన్ని తల్లిదండ్రులు సద్వినియోగం చేసుకోవాలని హుజూర్‌నగర్ పోస్టల్ సబ్ డివిజన్ ఇన్‌స్పెక్టర్ గౌని సురేశ్‌గౌడ్ అన్నారు. మండల పరిధిలోని లింగాల, గరిడేపల్లి సబ్ ఆఫీస్ పరిధిలోని మేదారం గ్రామంలో సోమవారం బ్రాంచ్ తపాలా కార్యాలయాన్ని తనిఖీ చేసి మాట్లాడారు. అప్పుడే పుట్టిన బాలికల నుంచి పదేండ్లలోపు బాలికలకు సుకన్య సమృద్ధి యోజ పథకం వరమన్నారు. ఆడపిల్లల వివాహానికి ఈ పథకం ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు. కార్యక్రమంలో బీపీఎంలు పెండెం తిరుపయ్య, చవగాని రాంబాబు, చలిగంటి పుల్లయ్య తదితరులు ఉన్నారు.

కుటుంబ సర్వేలో అనవసర ప్రశ్నలను తొలగించాలి : సీపీఐ

పాలకవీడు, నవంబర్ 11: ప్రభుత్వం నిర్వహిస్తున్న సమగ్ర కుటుంబ సర్వేలో అనవసర ప్రశ్నలను తొలగించాలని సీపీఐ నాయకుడు ధనుంజయ నాయుడు ప్రభుత్వాన్ని కోరారు. మండల కేంద్రంలో సోమవారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో నిర్వహించిన సర్వేపై నిప్పులు చెలరేగిన రేవంత్‌రెడ్డి నేడు అర్థం లేని ప్రశ్నలతో సర్వే జరిపించడం హాస్యాస్పదంగా ఉందని అన్నారు. కేవలం జనాభాలో ఏ కులం వారు ఎంత శాతం మంది ఉన్నారని మాత్రమే చేయాల్సి ఉండగా ఎన్ని కుక్కలు, పిల్లులు ఉన్నాయని, అర్థం లేని 75 ప్రశ్నలతో ప్రజలను విసిగించే విధంగా ఉన్నాయని తెలిపారు. సమావేశంలో నాయకులు ముళ్ల జానయ్య, చిలకరాజుశ్రీను పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి బాస్కెట్‌బాల్ పోటీలకు అక్కాచెల్లెళ్లు

రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన గాయత్రి, ప్రియాంక

సూర్యాపేట టౌన్, నవంబర్ 11 : ఇటీవల మహబూబ్‌నగర్ ఇండోర్ స్టేడియంలో జరిగిన రాష్ట్రస్థాయి అండర్ 19 బాస్కెట్ బాల్ ఎంపికలో సూర్యాపేట జిల్లా కేంద్రంలోని శ్రీ లక్ష్మి వెంకటసాయి ఒకేషనల్ కళాశాల విద్యార్థులు లావుడి గాయత్రి, ప్రియాంక ఎంపికైనట్లు కళాశాల కరస్పాండెంట్ కారింగుల బాలగౌడ్ తెలిపారు. గిరిజన కుటుంబానికి చెందిన హరినాయక్ నీలా దంపతుల కుమార్తె గాయత్రి, ప్రియాంక ఇద్దరు అక్కాచెల్లెళ్లు. రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన వారిని కళాశాల చైర్మన్ కారింగుల విజయలక్ష్మి, ప్రిన్సిపాల్ స్వాతిరెడ్డితో పాటు అధ్యాపకులు అభినందించారు.

వికారాబాద్ కలెక్టర్ మీద దాడి హేయమైన చర్య

హుజూర్‌నగర్, నవంబర్ 11 : వికారాబాద్ కలెక్టర్ ప్రతీక్ జైన్‌పై దాడి చేసిన వారిని వెంటనే శిక్షించాలని రాష్ట్ర పంచాయతీ సెక్రటరీ జిల్లా అధ్యక్షుడు పిడమర్తి ఇంద్రబాబు అన్నారు. హుజూర్‌నగర్‌లో సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ప్రజా సేవలో ఉన్న అధికారులకు రక్షణ కల్పించాల్సిన బాధ్యత ఉందని తెలిపారు.

ధాన్యం సేకరణలో చురుకైన పాత్ర పోషించాలి

- ఏఈఓల సమావేశంలో కలెక్టర్ ఇలా త్రిపాఠి

ప్రజల నుంచి వినతులు స్వీకరిస్తున్న కలెక్టర్ ఇలా త్రిపాఠి

నల్లగొండ, నవంబర్ 11: వానకాలం సీజన్‌కు సంబంధించిన ధాన్యం సేకరణలో వ్యవసాయ అధికారులు చురుకైన పాత్ర పోషించాలని కలెక్టర్ ఇలా త్రిపాఠి సూచించారు. సోమవారం కలెక్టరేట్‌లోని ఉదయాదిత్య భవన్‌లో ఏఈఓలతో నిర్వహించిన సమావేశంలో ఆమె మాట్లాడారు. కొనుగోలు కేంద్రాలను నిరంతరం పర్యవేక్షిస్తూ రైతులకు అందుబాటులో ఉండాలని, ప్రభుత్వం అందించే మద్దతు ధరను ప్రతి రైతుకు ఇచ్చేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. రైతులు పచ్చి ధాన్యం కాకుండా ఆరబెట్టి మార్కెట్‌కు తీసుకొచ్చేలా వారికి అవగాహన కల్పించాలన్నారు. కొన్న ధాన్యాన్ని ఎప్పటికప్పుడు మిల్లులకు రవాణా చేసేలా అధికారులు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. వర్షం వల్ల ధాన్యం తడువకుండా చూడాలని సూచించారు. కొనుగోలు కేంద్రాల్లో సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకు రావాలన్నారు. అనంతరం సన్న రకం ధాన్యం నిర్ధారణపై ప్రభుత్వం సరఫరా చేసిన క్యాలిపర్స్‌పై శిక్షణ ఇచ్చారు. సమావేశంలో అదనపు కలెక్టర్ శ్రీనివాస్, మిర్యాలగూడ సబ్ కలెక్టర్ అమిత్ నారాయణ్, డీఏఓ శ్రవణ్‌కుమార్ పాల్గొన్నారు.

ప్రజా సమస్యలు పరిష్కరించాలి

గ్రీవెన్స్‌లో ప్రజలు తమ దృష్టికి తీసుకొచ్చిన సమస్యలు ఎప్పటికప్పుడు పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఇలా త్రిపాఠి ఆదేశించారు. సోమవారం ఆమె గ్రీవెన్స్‌లో పాల్గొని ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. అనంతరం ఆయా శాఖల అధికారులతో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. గిరిజన ప్రాంతాల్లో నెలకొన్న సమస్యలు గుర్తించి వాటిని పరిష్కరించలని ఆదేశించారు.

కొబ్బరి కాయల విక్రయానికి 14న బహిరంగ వేలం

రామగిరి, నవంబర్ 11: నల్లగొండ పానగల్‌లోని ఛాయా సోమేశ్వరాలయం వద్ద కొబ్బరి కాయలు, లడ్డూ, పులిహోర ప్రసాదాల విక్రయానికి ఈ నెల 14న బహిరంగ వేలం నిర్వహించనున్నట్లు ఆలయ ఈఓ రాపోలు బాలకృష్ణ, ఆలయ కమిటీ చైర్మన్ గంట్ల అనంతరెడ్డి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆసక్తిగల వారు రూ.10వేల డిపాజిట్ చెల్లించి వేలంలో పాల్గొనాలని సూచించారు. పూర్తి వివరాలకు ఆలయంలో సంప్రదించాలని కోరారు.

నేడు నల్లగొండలో విద్యుత్ సరఫరాకు అంతరాయం

నల్లగొండ సిటీ, నవంబరు 11: విద్యుత్ లైన్లకు తగులుతున్న చెట్ల కొమ్మలను తొలగించే పనులు చేపడుతున్నందున మంగళవారం ఉదయం 8.30 గంటల నుంచి 11.30 వరకు జిల్లా కేంద్రంలోని పలు ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు విద్యుత్ అధికారులు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. పట్టణంలోని పకాశంబజార్, జిల్లా కోర్టు, రిజిస్ట్రేషన్ కార్యాలయం ఏరియా, మున్సిపాలిటీ కార్యాలయం, పద్మావతికాలనీ, క్రాంతినగర్, రామ్‌నగర్, మహిళాప్రాంగణం, మిర్యాలగూడరోడ్డు ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడనుందని, వినియోగదారులు సహకరించాలని కోరారు.

దొంగతనం కేసులో ఒకరికి రిమాండ్

నల్లగొండ సిటీ, నవంబరు 11 : కనగల్ మండల కేంద్రంలో ఇటీవల జరిగిన దొంగతనం కేసులో నిందితుడిని సోమవారం అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించినట్లు కనగల్ ఎస్ఐ విష్ణుమూర్తి తెలిపారు. నెల రోజుల క్రితం కనగల్ మండల కేంద్రానికి చెందిన ముద్దం నాగరాజు ఇంటికి వేసిన తాళాన్ని పగుల గొట్టి బీరువాలో ఉన్న తులంన్నర బంగారం, రూ.22 వేల నగదును దొంగిలించారు. ఈ కేసులో మండల కేంద్రానికి చెందిన రాయల రామకృష్ణను అరెస్ట్ చేసి కోర్టుకు రిమాండ్‌కు తరలించినట్లు ఎస్ఐ పేర్కొన్నారు. అతడి వద్ద నుంచి తులంన్నర బంగారంతో పాటు రూ.2500 నగదు, సెల్ ఫోన్‌ను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు.

సీపీఎం తిప్పర్తి మండల కార్యదర్శిగా భిక్షం

తిప్పర్తి, నవంబర్ 11: సీపీఎం మండల కార్యదర్శిగా మన్నెం భిక్షం మరోమారు ఎన్నికయ్యారు. ఆదివారం మండల కేంద్రంలో జరిగిన సీపీఎం మండల మహాసభలో ఆయనను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. పార్టీ మండల కమిటీ సభ్యులుగా నన్నూరి వెంకటరామ్ రెడ్డి , భీమగాని గణేశ్, గండమళ్ల రాములు, చెనగోని వెంకన్న, ఆకటి లింగయ్య, దొంగరి వెంకన్న, పోకల శశిధర్, జంజరాల సైదులు, జంజరాల ఉమ, మంత్రాల మంగమ్మ, మాలి భార్గవి ఎన్నికయ్యారు.

ధాన్యం కొనుగోలు కేంద్రాల తనిఖీ

త్రిపురారం, నవంబర్ 11: మండల కేంద్రంలో సహకార సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సోమవారం జిల్లా కోఆపరేటీవ్ అధికారి పత్యానాయక్, అసిస్టెంట్ రిజిస్ట్రార్ ఎం.మురళి తనిఖీ చేశారు. రైతులు దళారుల చేతుల్లో మోసపోకుండా ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో అమ్ముకొని మద్దతు ధర పొందాలని సూచించారు. వారి వెంట చైర్మన్ జయరాంనాయక్, డైరెక్టర్లు సైదులు, గాసీరాం, సిబ్బంది ఉన్నారు.

నేడు మునుగోడులో దొడ్డి కొమురయ్య విగ్రహావిష్కరణ

మునుగోడు, నవంబర్,11:మునుగోడు మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన దొడ్డి కొమురయ్య విగ్రహాన్ని మంగళవారం నిర్వహించనున్నట్లు కురమ యువ చైతన్య సమతి నాయకులు తెలిపారు. కార్యక్రమానికి మునుగోడు మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌డ్డితో పాటు, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య, ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న, తుల ఉమా, సరిత తిరుపతయ్య, ఎగ్గె మల్లేశం, క్యామ మల్లేశం, విశారదన్ మహారాజ్ హాజరు కానున్నట్లు పేర్కొన్నారు. కురుమ కులస్తులు హాజరై కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరారు.

అబుల్ కలాం స్ఫూర్తితో విద్యార్థులు ముందుకు సాగాలి

- వీసీ అల్తాఫ్ హుస్సేన్

ఆజాద్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న వీసీ అల్తాఫ్ హుస్సేన్, రిజిస్ట్రార్ రవి

రామగిరి, నవంబర్ 11 : భారత ప్రభుత్వ తొలి విద్యాశాఖ మంత్రి మౌలానా అబుల్ కలాం ఆజాద్ స్ఫూర్తితో విద్యార్థులు తమ లక్ష్యసాధనకు ముందుకు సాగాలని ఎంజీయూ వీసీ ప్రొఫెసర్ ఖాజా అల్తాఫ్ హుస్సేన్ సూచించారు. మౌలానా అబుల్ కలాం ఆజాద్ 147వ జయంతిని పురస్కరించుకొని ఎంజీయూలో సోమవారం నిర్వహించిన కార్యక్రమంలో ఆయన పాల్గొని ఆజాద్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. భారత స్వాతంత్ర్య సమరయోధుడిగా దేశ స్వాతంత్ర్యం కోసం పోరాడిన ఆజాద్ తొలి విద్యాశాఖ మంత్రిగా విద్యాభివృద్ధికి కృషి చేశారన్నారు. విద్యార్థులు చదువుతో పాటు సమాజ సేవలో భాగస్వామ్యం కావాలని సూచించారు. కార్యక్రమంలో రిజిస్ట్రార్ ప్రొఫెసర్ అల్వాల రవి, వర్సిటీ ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ డాక్టర్ పి.మద్దిలేటి, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

జాతీయస్థాయి ఖోఖో పోటీలకు గురుకుల విద్యార్థిని

విద్యార్థులను అభినందిస్తున్న ఆర్సీ సంధ్య

నల్లగొండ రూరల్, నవంబర్ 11 : నల్లగొండ పట్టణంలోని మహాత్మా జ్యోతిరావుపూలే బీసీ గురుకుల విద్యార్థినులు శ్రీకావ్య పటేల్, చందన జాతీయ స్థాయి ఖోఖో పోటీలకు ఎంపికైనట్లు ఆర్సీఓ సంధ్య తెలిపారు. సోమవారం విద్యార్థినులను అభినందించి మాట్లాడారు. ఈ నెల 8 నుంచి 10 వరకు ఖమ్మంలోని కల్లూరులో జరిగిన రాష్ట్రస్థాయి ఖోఖో పోటీల్లో ఉమ్మడి జిల్లా జట్టు తరపున ఆడిన విద్యార్థినులు ప్రతిభ కనబర్చడంతో వారిని రాష్ట్ర జట్టుకు ఎంపిక చేశారు. డిసెంబర్ 5 నుంచి 8 వరకు ఉత్తరప్రదేశ్‌లోని అయోధ్యలో జరుగనున్న ఎస్‌జీఎఫ్ అండర్ -17 బాలికల జాతీయస్థాయి ఖోఖో పోటీల్లో వారు పాల్గొననున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో ఏటీపీ సంధ్యారాణి, పీఈటీ నాంగేంద్ర, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

స్వయం సహాయక సంఘాలు ఆర్థికంగా అభివృద్ధి చెందాలి

- ఎంపీడీఓ జ్ఞానప్రకాశ్‌రావు

కోడి పిల్లలు పంపిణీ చేస్తున్న ఎంపీడీఓ జ్ఞానప్రకాశ్‌రావు

కట్టంగూర్, నవంబర్ 11 : స్వయం సహాయక సంఘాల సభ్యులు ఆర్థికంగా అభివృద్ధి చెందాలని ఎంపీడీఓ పెరుమాళ్ల జ్ఞానప్రకాశ్‌రావు సూచించారు. ఇందిరా మహిళా శక్తి పథకంలో భాగంగా మండలంలోని అయిటిపాముల, మునుకుంట్ల, బొల్లేపల్లి, ఈదులూరు. ముత్యాలమ్మగూడెం గ్రామాలకు చెందిన స్వయం సహాయక సంఘాల మహిళలకు సోమవారం వెలుగు కార్యాలయంలో నాటుకోడి పిల్లలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎంపీఓ చింతమల్ల చలపతి, ఏపీఎం కస్పరాజు సైదులు, సీసీలు కారింగ్ శంకర్, వెంకన్న, మల్లేశ్వరి, శాంతి, ఇందిరా, మండల సమాఖ్య అధ్యక్షురాలు చైతన్య, మహిళలు పాల్గొన్నారు.

రైతుల ధాన్యాన్ని మద్దతు ధరకు కొనుగోలు చేయాలి

- సీపీఎం రాష్ట్ర నాయకుడు వీరారెడ్డి

సమావేశంలో మాట్లాడుతున్న తుమ్మల వీరారెడ్డి

శాలిగౌరారం/కేతేపల్లి, నవంబర్ 11 : రైతులు పండించిన ధాన్యాన్ని మొత్తం మద్దతు ధరకు కొనుగోలు చేయాలని సీపీఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు తుమ్మల వీరారెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం శాలిగౌరారం, కేతేపల్లి మండల కేంద్రాల్లోని పార్టీ కార్యాలయాల్లో జరిగిన పార్టీ మండల మహాసభల్లో ఆయన పాల్గొని మాట్లాడారు. మిల్లర్ల సమస్యలను పరిష్కరించి రైతులకు న్యాయం చేయాలన్నారు. అంతకు ముందు మండల కేంద్రంలో ర్యాలీ నిర్వహించారు. సమావేశంలో జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కందాల ప్రమీల, కల్లూరి లింగయ్య, మక్క బుచ్చిరాములు, జగన్, వెంకన్న, రమేశ్, రాంరెడ్డి, డెంకెల లింగయ్య, అంజి, కేతేపల్లిలో నాయకులు బొజ్జ చినవెంకులు, సీహెచ్.లూర్థుమారయ్య, ఏళ్ల అశోక్‌రెడ్డి, ఎల్.రాజు, శ్రీనివాస్ పాల్గొన్నారు.

కేవీకేలో వరిసాగుపై రైతులకు అవగాహన

రైతులకు విత్తనాలు అందిస్తున్న కేవీకే శాస్త్రవేత్తలు

త్రిపురారం, నవంబర్ 11: గుర్రంపోడు మండలం పిట్టలగూడెం గ్రామానికి చెందిన 30 మంది షెడ్యూల్ కులాల రైతులకు కేవీకేలో ఉన్న జేజీఎల్ 24423 రకం వరి విత్తనాలను సోమవారం కేవీకే ప్రోగ్రాం కోఆర్డినేటర్ డాక్టర్ ఎస్. శ్రీనివాస్‌రావు అందించారు. అనంతరం విత్తనం లక్షణాలు, కలుపు నివారణ చర్యలు, చీడపీడలపై అవగాహన కల్పించారు. కేవీకేలో సాగు చేసిన పత్తిచేలో చేపడుతున్న సస్య రక్షణపై రైతులకు వివరించారు. కార్యక్రమంలో శాస్త్రవేత్తలు పల్లవి, రాములమ్మ పాల్గొన్నారు.

స్నేహితుడి కుటుంబానికి ఆర్థిక సాయం


ఆర్థిక సాయం అందిస్తున్న పూర్వ విద్యార్థులు

నార్కట్‌పల్లి, నవంబర్ 11 : మండలంలో చెర్వుగట్టు గ్రామానికి చెందిన కలుకూరి రవిశంకర్ ఇటీవల మృతి చెందాడు. విషయం తెలుసుకున్న అతడి స్నేహితులు (నెమ్మాని హైస్కూల్ 1998-99టెన్త్‌బ్యాచ్ పూర్వవిద్యార్థులు) సోమవారం చెర్వుగట్టుకు వెళ్లి రవిశంకర్ కుటుంబ సభ్యులను పరామర్శించారు. కుటుంబ సభ్యులకు రూ.70వేల ఆర్థిక సాయం అందించారు. కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు చింత సుధాకర్, పందుల రామచంద్రు, కట్ట జ్యోతి, పద్మ, లింగయ్య, రమేశ్, స్వామి, రవిశంకర్, నరేందర్ పాల్గొన్నారు.

విశ్వకర్మ లీడర్ అవార్డుకు కుమారస్వామి ఎంపిక

మర్రిగూడ,నవంబర్ 11: మండలంలోని యరగండ్లపల్లికి చెందిన నారోజు కుమారస్వామి విశ్వకర్మ నాలెడ్జ్ సంస్థ అందించే విశ్వకర్మ లీడర్ అవార్డుకు ఎంపికయ్యారు. విశ్వకర్మల ఐక్యతతో పాటు వివిధ కార్యక్రమాలు నిర్వహించినందుకు ఆయనకు అవార్డు దక్కింది. ఢిల్లీలోని తెలంగాణ భవన్‌లో ఈ నెల 13న నిర్వహించే కార్యక్రమంలో లీడర్ అవార్డును అందుకోబోతున్నట్లు కుమారస్వామి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు.

ప్రజావాణికి 39 దరఖాస్తులు

- ఫిర్యాదులను వెంటనే పరిష్కరించాలి
- ఇంటింటి కుటుంబ సర్వేను వేగవంతం చేయాలి : కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్

ప్రజల నుంచి ఫిర్యాదులు స్వీకరిస్తున్న కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్

సూర్యాపేట, నవంబర్ 11 : ప్రజావాణి కార్యక్రమంలో వచ్చిన దరఖాస్తులను సంబంధిత శాఖ అధికారులు వెంటనే పరిష్కరించాలని కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ ఆదేశించారు. కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో కలెక్టర్ ప్రజల నుంచి సమస్యలపై విన్నపాలను స్వీకరించారు. శాఖల వారీగా ఫిర్యాదులను త్వరగా పరిష్కరించాలని అధికారులకు తెలిపారు. కలెక్టరేట్‌లోని వివిధ శాఖల సిబ్బంది బయోమెట్రిక్ అటెండెన్స్ వివరాలు నివేదిక పంపాలని, హాజరు శాతం సరిగా లేని వారి పనితీరును పర్యవేక్షించాలన్నారు. న్యూ ఇండియా లిటరసీ ప్రోగ్రాంపై కమిటీలను ఏర్పాటు చేసి మండలాలు, మున్సిపాల్టీల వారీగా కమిటీలను ఏర్పాటు చేసి లిటరసీ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. జిల్లాలో చదువురాని వారిని గుర్తించి మొదటి దశగా 27,840 మందికి వలంటీర్స్ ద్వారా చదువు నేర్పిస్తారని, దీని కోసం ప్రత్యేక కార్యాచరణ రూపొందిస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే వేగవంతంగా జరుగాలని ఎన్యుమరేటర్స్, సూపర్‌వైజర్‌లు జాగ్రత్తగా నింపాలని, జిల్లాలో ఇప్పటి వరకు 54,626 ఇండ్లను సర్వే చేసినట్లు చెప్పారు. కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ పి.రాంబాబు, డీడబ్ల్యూఎంఓ జగదీశ్‌రెడ్డి, డీఎఫ్ఓ సతీశ్‌కుమార్, డీఆర్‌డీఓ వి.అప్పారావు, డీఎంఅండ్‌హెచ్‌ఓ కోటాచలం, డీఈఓ అశోక్, సీపీఓ ఎల్.కిషన్, డీజీడీఓ శంకర్, డీఏఓ శ్రీధర్‌రెడ్డి, డీసీఓ పద్మజ, ఎస్సీ అభివృద్ధి అధికారి లత, పశు సంవర్ధకశాఖ అధికారి శ్రీనివాస్, పరిశ్రమల శాఖ అధికారి సీతరాంనాయక్, పీడీ ఎస్సీ కార్పొరేషన్ శ్రీనివాస్‌నాయక్, మిషన్ భగీరథ ఇంజినీర్ శ్రీనివాస్, పీఓడబ్ల్యూ నరసింహారావు ఉన్నారు.

పేద విద్యార్థినికి ఎమ్మెల్యే చేయూత

ఆర్థిక సాయం అందజేస్తున్న ఎమ్మెల్యే సామేలు

తుంగతుర్తి, నవంబర్ 11 : మండల పరిధిలోని వెంపటి గ్రామానికి చెందిన నిరుపేద దళిత విద్యార్థినికి సోమవారం హైదరాబాద్‌లోని తన నివాసంలోఎమ్మెల్యే మందుల సామేలు చేయూత అందించారు. గ్రామానికి చెందిన కొండగడుపుల మహేశ్వరి డాక్టర్ కావాలనే కోరికతో మొదటి ప్రయత్నంలోనే నీట్‌లో ప్రతిభ కనబర్చి కామినేని దంత వైద్య కళాశాలలో బీడీఎస్ సీటు సాధించింది. తండ్రికి పక్షవాతం, కుటుంబ ఆర్థిక ఇబ్బందులతో ఫీజు కట్టలేక సీటు వదిలేసింది. ఈఏడాది చదువుపై మమకారం చంపుకోలేక ఎంసెట్ రాసి ఆర్టికల్చర్ కళాశాలలో సీటు సంపాదించింది. దీంతో ఫీజు కట్టలేని పరిస్థితిని తెలుసుకున్న ఎమ్మెల్యే మందులు సామేలు రూ.లక్ష ఆర్థిక సాయం అందజేశారు.

ప్రభుత్వాల త